క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని బంగారుగూడలో గల ఆదర్శ పాఠశాలలో 9 నుంచి 10వ తరగతి ఆంగ్లం, 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు గణితం బోధించేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్జెక్టులు బోధించే అభ్యర్థి సంబంధిత సబ్జెక్టులో ఎంఏ, బీఎడ్ పూర్తి చేసి టెట్ అర్హత సాధించి ఉండాలన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు..

ఆదిలాబాద్‌టౌన్: డిగ్రీ కళాశాలలో మూడో విడత ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రఘుగణపతి ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ ద్వారా విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈనెల 25లోగా దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈనెల 13 నుంచి 19 వరకు గడువు ఉండగా, పొడగించడం జరిగిందన్నారు.

ఇందిరమ్మ ఇళ్లతో పేదల కల సాకారం

నేరడిగొండ: పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. గురువారం మండలంలోని బుద్ధికొండ గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆడే వసంత్‌రావు, సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, క్లాం నారాయణ రెడ్డి, బద్దం పోతారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువు తయారీపై అవగాహన

కైలాస్‌నగర్: సేంద్రియ ఎరువుల వినియోగంతోనే ఆరోగ్యవంతమైన పంటలను పండించవచ్చని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ బైరీ శంకర్ అన్నారు. బల్దియా వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గురువారం పట్టణంలోని బంగారుగూడ మైనార్టీ గురుకుల పాఠశాలలో సేంద్రియ ఎరువుల తయారీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తడి చెత్త ద్వారా ఎరువును తయారు చేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ అవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

బోథ్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని డీఐఈవో జాదవ్ గణేష్ అన్నారు. గురువారం బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను పరిశీలించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 30 శాతం అడ్మిషన్లు పెంచాలని సూచించారు. మెరుగైన వసతులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని అన్నారు. ప్రిన్సిపాల్ విఠల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మండల స్థాయి ఎంపిక పోటీలు



పరిశీలిస్తున్న డీవైఎస్‌వో జక్కుల శ్రీనివాస్

ఆదిలాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రీడా పాఠశాలల్లో నాల్గో తరగతిలో ప్రవేశాల కోసం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గురువారం మండల స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఆదిలాబాద్ అర్బన్, ఆదిలాబాద్ రూరల్, మావల మండలాలకు సంబంధించిన ఎంపిక పోటీలను నిర్వహించగా, 10 మంది విద్యార్థులు హాజరయ్యారు. శారీరక సామర్థ్య పరీక్షలు, క్రీడా ఈవెంట్లు నిర్వహించి క్రీడా పాఠశాల శిక్షకులు రాజు, కబీర్ దాస్, రమేశ్ మార్కులు కేటాయించారు. మెరిట్ సాధించిన వారిని ఈనెల 23న జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు డీవైఎస్‌వో జక్కుల శ్రీనివాస్ తెలిపారు. ఎంఈవోలు సోమయ్య, సరోజ, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం నేడు లక్కీ డ్రా

ఆదిలాబాద్‌రూరల్: బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ విద్యార్థుల ఎంపిక కోసం శుక్రవారం జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవనంలో లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు జిల్లా దళితాభివృద్ధి శాఖ అధికారి సునీత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

లక్కీ డ్రా వాయిదా

ఉట్నూర్‌రూరల్: ఈనెల 20న శుక్రవారం నిర్వహించాల్సిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల లక్కీ డ్రా పడినట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈనెల 21న ఉదయం 11గంటలకు ఉట్నూర్ పీఎంఆర్సీ యందు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

అధ్వాన రోడ్లతో అవస్థలు

- కోతకు గురైన వంతెన.. కంకర తేలిన బీటీరోడ్డు
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రజలు



ఈ ఫొటోలో కనిపిస్తున్నది లింగుగూడ మీదుగా ధర్‌లొద్దీ, పూనగూడ గ్రామాలకు వెళ్లే కంకర రోడ్డు. దివంగత నేత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో వేసిన బీటీ రోడ్డు కావడంతో ప్రస్తుతం ఆ రోడ్డు కంకర తేలింది. ప్రస్తుతం రోడ్డు దుస్థితి బాగా లేకపోవడంతో అటు వైపు నుంచి వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.



ఈ ఫొటోలో కనిపిస్తున్నది ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ధర్‌లొద్దీ, పూనగూడ, తోషం గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గంలోని లింగుగూడ సమీపంలో గల వంతెన దుస్థితి. గతంలో ఇక్కడ తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి కొట్టుకుపోయింది. ఆ వంతెనపై నుంచి వెళ్లే గ్రామాల ప్రజలు ప్రమాదకరంగా ప్రయాణం కొనసాగిస్తున్నారు.

ఆదిలాబాద్‌రూరల్: గతంలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాల్లోని వంతెనలు, రోడ్లు కోతకు గురయ్యాయి. అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలకు అంతరాయం కలుగకుండా చూశారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. అయితే ఈ సంవత్సరం వానాకాలం ప్రారంభంలోనే గత కొన్ని రోజుల కిందట వర్షాలు జోరుగా కురిశాయి. దీంతో తాత్కాలికంగా చేపట్టిన రోడ్డు, వంతెన మరమ్మతులు వరద నీటికి కొట్టుకుపోయాయి. దీంతో పలు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గంలోని గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలం కావడంతో మారుమూల గిరిజన గ్రామాలలోని ఆదివాసీ గిరిజన ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అయితే ఆ సమయంలో రోగిని అత్యవసర సమయంలో చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఇబ్బందులు తప్పేలా లేవు. కనీసం ఎడ్లబండి కూడా వెళ్లాలేని దుస్థితి.

శాశ్వత పరిష్కారం ఎప్పుడో..

ఆదిలాబాద్ రూరల్ మండలంలో చాలా గిరిజన గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు లేవు. అంతేకాకుండా గతంలో కురిసిన భారీ వర్షాలకు వంతెనలు, రోడ్లు కోతకు గురయ్యాయి. దీంతో ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో వాగులు పొంగి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అయితే తాత్కాలిక మరమ్మతులు చేపట్టకుండా పూర్తిస్థాయిలో పనులు చేపట్టి శాశ్వత పరిష్కరం చూపించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు



తమ గ్రామం మీదుగా ధర్‌లొద్దీ, పూనగూడ, తోషం గ్రామాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. తమ గ్రామ సమీపంలోని వంతెన వరద నీటికి కొట్టుకుపోయింది. తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దీంతో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు కొట్టుకుపోయింది. ప్రస్తుతం రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం.

– సిడాం లక్ష్మణ్, మాజీ సర్పంచ్, లింగుగూడ

ఆదివాసీల హక్కులను కాపాడండి

కైలాస్‌నగర్: ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ పేరిట జారీ చేసిన జీవో49 ఆదివాసీ హక్కులను కాలరాసేలా ఉందని దాన్ని వెంటనే రద్దు చేసి అక్కడి గిరిజనులకు స్వేచ్ఛ కల్పించాలని మాజీ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసి ఆదివాసీల సమస్యలపై చర్చించారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్లను ఏకపక్షంగా టైగర్ కన్జర్వేషన్‌లో కలపడంతో అడవులు, అటవీ భూములను నమ్ముకుని బతికే గిరిజనుల హక్కులకు భంగం వాటిల్లుతుందన్నారు. పోడు భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ముందుకు వస్తున్న క్రమంలో జీవో 49 జారీ చేయడం సరికాదన్నారు. 339 ప్రభావిత గ్రామాల్లోని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. అక్రమంగా పెట్టిన కేసులన్నింటిన్ని ఎత్తివేసి షెడ్యూల్ 5 ప్రకారం ఆదివాసీ గిరిజనులకు రక్షణ కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.



జూపల్లిని సన్మానిస్తున్న సోయం బాపూరావు

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

సిరికొండ: భూ సమస్యలు పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహసీల్దార్ తుకారం అన్నారు. మండల కేంద్రంలో గురువారం మహాలక్ష్మి ఆలయ ఆవరణలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతీ రైతు భూ సమస్యలను పరిష్కరించడం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

దర్బతండా, నాగమల్యాల్ గ్రామాల్లో..

నేరడిగొండ: భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహద పడతాయని తహసీల్దార్ ఎంఏ కలీమ్ అన్నారు. గురువారం మండలంలోని దర్బతండా, నాగమల్యాల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుల్లో దీర్ఘకాలిక భూ సమస్యలు, భూ తగాదాలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఏవైనా సమస్యలుంటే రైతులు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆర్ఐ నాగోరావు, ఏఈవోలు గజేందర్, స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శులు రాజ్‌కిరణ్, అరుణ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



దరఖాస్తు అందజేస్తున్న రైతులు

హెచ్‌సీఏ అండర్–19 జట్టుకు ఎంపిక

నేరడిగొండ: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గురువారం జరిగిన హెచ్‌సీఏ అండర్–19 క్రికెట్ జట్టు ఎంపికలో ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలకు చెందిన క్రీడాకారులకు పోటీ నిర్వహించారు. ఈ పోటీల్లో నేరడిగొండకు చెందిన జాదవ్ లక్కీ స్థానం దక్కించుకున్నాడు. ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా లక్కీ ఆకట్టుకున్నాడు. అతడికి ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా ప్రత్యేక పురస్కారం అందజేశారు. లక్కీ శుక్రవారం నుంచి మంచిర్యాలలో ప్రారంభమయ్యే అండర్–19 జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొననున్నాడు. లక్కీ జాదవ్, ఆదిలాబాద్–నిర్మల్ జిల్లాల సంయుక్త జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. గ్రామస్తులతో పాటు క్రీడాకారులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లెం నారాయణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చోలే ప్రభాకర్, అక్కెపెల్లి లక్ష్మణ్, ముస్తాఫా, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు గురువారం బోథ్, సొనాల మండలాల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. బోథ్ మార్కెట్ యార్డు కార్యాలయ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

బేల: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ ఫ్లెక్సీ ఎదుట కేక్‌కట్ చేశారు. సవాపురే విలాస్, ఫైజుల్లాఖాన్, నాక్లే రాందాస్, మినక సుధాంరెడ్డి పాల్గొన్నారు.

కైలాస్‌నగర్: రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రజాసేవభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. నాయకులు నగేష్, సాయిచరణ్ గౌడ్, నర్సింగ్, సంతోష్ రావు, షకీల్, బండారి సతీష్ పాల్గొన్నారు.

నేరడిగొండ: రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడే వసంత్ రావ్, యువజన కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డిలతో కలిసి కేక్ కట్ చేశారు.



కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చదువుతోనే ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ఉట్నూర్‌రూరల్: చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ప్రతిఒక్కరూ ఉన్నత చదువులపై దృష్టి సారించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల వారణాసీలో ఐఐటీ సీటు సాధించిన పెందూర్ విఘ్నేశ్వర్ అనే విద్యార్థిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు గంగారాం, ప్రభాకర్, విఘ్నేశ్వర్ తండ్రి అశోక్ పాల్గొన్నారు.

సికిల్‌సెల్ నివారణకు కృషి చేద్దాం

సికిల్‌సెల్, అనేమియా రాకుండా ఉండాలంటే ప్రతిఒక్కరు డాక్టర్ల సలహాలు, సూచనలు పాటించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం మండలంలోని గంగాపూర్‌లో జరిగిన ప్రపంచ సికిల్‌సెల్ అనిమియా దినోత్సవంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్‌తో కలిసి పాల్గొన్నారు. వ్యాధి లక్షణాల గురించి ఆదివాసీలకు వివరించారు.

సికెల్‌సెల్‌ను నయం చేయవచ్చు

బోథ్: సికెల్‌సెల్, అనేమియా అనేది రక్తహీనత లోపం, వంశపరపార్యంగా సంభవించే వ్యాధని దీన్ని వైద్యం ద్వారా నయం చేసుకోవచ్చని సొనాల పీహెచ్‌సీ వైదాధికారి నవీన్ రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ సికెల్‌సెల్ అనేమియా డేలో భాగంగా సొనాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కవిత, ఫార్మసీ ఆఫీసర్ మనోహర్, హెల్త్ అసిస్టెంట్ లింగారెడ్డి, చంద్రకళ పాల్గొన్నారు.

వ్యవసాయక్షేత్రాలకు దారి చూపాలి

బోథ్: మండలంలోని పొచ్చెర గ్రామం నుంచి గుట్ట చేన్లు, సోమన్న దేవుడి వైపు వెళ్లేందుకు దారి చూపాలని గ్రామస్తులు తహసీల్దార్ సుభాష్ చందర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. గతంలో 33 ఫీట్ల దారి ఉండేదని, ప్రస్తుతం కనీసం మనుషులు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. రికార్డులను ఆధారంగా తీసుకుని దారిని వెడల్పు చేయాలని కోరారు.

మహిళలకు అండగా షీటీం

గుడిహత్నూర్: మహిళలకు అండగా షీ టీం సేవలు అందిస్తోందని ఏఎస్సై సుశీల అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గురువారం అవగాహన కల్పించారు. బాలికలు, మహిళలు వేధింపులకు గురైతే వెంటనే షీటీం, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు అప్‌లోడ్ చేయవద్దన్నారు. ఎవరైనా అదే విధంగా గుడ్ టచ్– బ్యాడ్ టచ్ గురించి వివరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వాణి, మహిళ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో షీటీం సభ్యులు

'రైతుభరోసా ఎన్నికల స్టంట్‌లో భాగమే'

ఆదిలాబాద్‌టౌన్: రైతు భరోసా నిధులు విడుదల చేయడం ఎన్నికల స్టంట్‌లో భాగమేనని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. రైతులకు అన్యాయం చేస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు డబ్బులు జమ చేస్తుందని, రైతుబంధు ఎన్నికలబంధుగా మారిందన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల ముందు సైతం ఇదే రీతిలో రైతు భరోసా వేశారని, యాసంగి సీజన్‌లో నాలుగు ఎకరాల వరకే రైతు భరోసా ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. రైతుబీమా అమలు చేయలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు యాసం నర్సింగ్‌రావు, మెట్టు ప్రహ్లాద్, పరమేశ్వర్, అశోక్ స్వామి, శ్రీనివాస్, రాజు, దయానంద్, తిరుపతి, ప్రశాంత్, నరేశ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జోగు రామన్న

'మోదీ పాలనలో దేశం అభివృద్ధి'

నేరడిగొండ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల పాలనలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు నారాయణ, సీనియర్ నాయకులు జాదవ్ పరశురాంలు అన్నారు. గురువారం మండల కేంద్రంలో వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి ఆకుల రాజశేఖర్, ఆడెపు రమేశ్, మండాడి కృష్ణ, మెరుగు శ్రీధర్ రెడ్డి, రంజిత్, రాజేందర్ రెడ్డి, ఏరు రాజేశ్వర్, భీంరావు, సాబ్లే ఉత్తమ్ సింగ్, ప్రణీత్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

ఇచ్చోడ: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ మండల అధ్యక్షుడు రమేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీ గుర్తింపు నిస్తుందన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీలను బీజేపీ కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలని కోరారు. సమావేశంలో బోథ్ అసెంబ్లీ కన్వీనర్ కదం బాబారావు, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మడి బీంరెడ్డి, మాధవ్ అమ్టె, కొల్లూరి చంద్రశేఖర్, తుల్సిరాం, పాండురంగ్, మచ్చ అజయ్ పాల్గొన్నారు.

బేల: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానందం పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీరామ మందిరం కమ్యూనిటీ హాల్‌లో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాయకులు బోయర్ విజయ్, బోనిగిరివార్ గణేష్, తాక్రే మురళీధర్, దత్తా నిక్కమ్, ఇంద్రశేఖర్, రాకేష్, సందీప్ పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

తలమడుగు: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 22న మండలంలోని ఉండంలో వికసిత భారత్ సంకల్ప సభ నిర్వహించినట్లు ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే బీజేపీ నాయకులు సుంకిడిలో సభ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కనపర్తి చంద్రకాత్, కిరణ్, మహేందర్ జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

జైనథ్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ అన్నారు. జైనథ్ మండలంలోని నిరాల గ్రామంలో గల త్రినేత్ర ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప సభలో పాల్గొన్నారు. మోదీ చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సుభీక్షంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు బోయర్ విజయ్, మయూర్‌చంద్ర, లోక కరుణాకర్ రెడ్డి, సుభాష్, కట్కం రాందాస్, ప్రవీణ్, గజానంద్, వెంకట్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నార్నూర్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్‌ఈవో రవీందర్ రాథోడ్ అన్నారు. గురువారం గాదిగూడ మండలంలోని అర్జుని గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటి చుట్టూ వర్షపు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యం చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సులోచన, హెచ్ ఏ మోహన్, ఆశ కార్యకర్త సురేఖ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: వర్షాకాలంలో అనారోగ్యం బారిన పడకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదిలాబాద్ రూరల్ తహసీల్దార్ గోవింద్, మండల వైద్యాధికారి సర్ఫారాజ్‌లు అన్నారు. గురువారం మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హత్తిగుట్ట, బోరింగ్ గూడ, రాజు గూడ గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. అలాగే పిల్లలకు ఐరన్ మాత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సాయి మహేశ్, జిల్లా టీబీ సిబ్బంది దయానందం, అరుణ్, బొమ్మెత సుభాష్, శకుంతల పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఈవో రవీందర్ రాథోడ్

పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలి

బోథ్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ సభ్యులు గురువారం ఎంఈవో మహమూద్ హుస్సేన్‌కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలన్నారు. అనేక పాఠశాలల్లో మురుగుదొడ్లు, బెంచీలు లేవని అన్నారు. అనుమతులు లేకుండా పాఠశాలలు నిర్వహిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ పాఠశాలను తనిఖీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మున్సిఫ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సంక్షిప్త వార్తలు

పరామర్శ

బేల: మండలంలోని సోన్‌కాస్, సాంగిడి గ్రామాల్లో ఇటీవల పిడుగుపడి మృతి చెందిన కోవ సునీత, గేడం నందిని కుటుంబసభ్యులను గురువారం ఆదిలాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

బోథ్: సొనాల మండలంలోని పార్డి(బి) గ్రామానికి చెందిన బండు పటేల్ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. సాకెర గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు సకారం, సొనాల మండల కేంద్రానికి చెందిన బోరిగెపు రాజారాం ఇటీవల ప్రమాదానికి గురవ్వగా ఆయనను పరామర్శించారు.

నోటు పుస్తకాలు, పెన్నులు అందజేత

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని కచికంటి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సమనుజ్జ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను అందజేశారు. ట్రస్టు అధ్యక్షుడు విశ్వనాథ్, సోని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమారాణి, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

కైలాస్‌నగర్: ఇటీవల ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా ఉత్తమ పరిపాలన అధికారిగా జాతీయ అవార్డును అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షాను గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల కో ఆర్డినేటర్, ఉద్యోగులు సన్మానించారు. డీసీవో అనిల్ కాంబ్లే, పాఠశాల, కళాశాల సిబ్బంది సురేశ్, యోగేష్, గిరి, సతీష్, చందన, నిషత్ పాల్గొన్నారు.

అన్నదానం

కైలాస్‌నగర్: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని యువజన కాంగ్రెస్ నాయకులు గురువారం ఆదిలాబాద్ పట్టణం కేఆర్‌కే కాలనీలో గల వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. నాయకులు అల్మాస్‌ఖాన్, సాయి చరణ్ గౌడ్, వేముల నాగరాజు, నాహిద్, సామ రూపేష్ రెడ్డి పాల్గొన్నారు.